విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 18, జూన్ 2023

అక్రమ ప్రాజెక్టు అప్పర్ భద్రాతో అన్నదాతకు కన్నీరే..!

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : కర్నాటకలో అక్రమంగా చేపట్టిన అప్పర్ భద్రా ప్రాజెక్టుతో అన్నదాతలు కన్నీరు పెడుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం అప్పర్ భద్రా, నవలి ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో వామపక్ష, ప్రతి పక్ష పార్టీల నాయకులతో కలసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రం లోని వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయ కళ్యాణ మంటపంలో నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, న్యూ డెమక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి,టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు దేవళ్ళ మురళి, సరిపూటి రమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జాఫర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా అనంతపురం జిల్లా ఎడారికి కెరాఫ్‌గా ఉందని అనేక మంది రైతులు ఇతర రాష్ట్రాలకు నిత్యం వలసలు వెళ్ళిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అప్పులు చేసి పంటలు పండించిన అన్నదాతలు సాగునీరు లేక నష్టాల ఊబిలో చిక్కుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని విచారం వ్యక్తంచేశారు. ఇలాంటి తరుణంలో చేయూత నివ్వాల్సిన ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని దీంతో రైతన్నలు దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు.నీటి కోసం రాష్ట్రాల మధ్య యుద్ధాలు జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు తీసుకుని అన్నదాతల మధ్య త్రాగునీరు సాగునీటి వివాదాలను సృష్టిస్తోందని మండిపడ్డారు.ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో వ్యవసాయ అనుబంధ పరిశ్రమల సంరక్షణకు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రైతు భరోసా పూర్తిస్థాయిలో ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మొత్తాన్ని కలిపి 13,500ల రూ ఇస్తున్నట్లు రైతులను మభ్య పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్నదాతల వేసిన పంటలకు ఆర్థిక నష్టాలు జరగకుండా రైతులు సుభిక్షంగా ఉండేలా ఆదాయం పెంచుకునే నిర్మాణం చర్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్ట లేకపోతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో కుడేరు మండలంలో మాత్రమే 16 నెలల్లో 15 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.రైతులకు ఇవ్వాల్సిన డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ పరికరాలు, పంటలకు కనీస మద్దతు ధర, పంటల బీమా పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తూ రైతులను మనోవేదనకు గురి చేస్తోందని ఏకరువు పెట్టారు. అఖిల పక్ష పార్టీలు ఈ అక్రమ ప్రాజెక్టులను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయని ఆ క్రమంలోనే ఈనెల 21 న జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ఎత్తున రైతు గర్జన సభ ఏర్పాటు చేశామన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున రైతు సంఘం నాయకుడు చంద్ర శేఖర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామక్రిష్ణ, రమణ,నాగరాజు, లింగమయ్య, నగర సహాయ కార్యదర్శి అల్లిపీర, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్ స్వామి, టిడిపి నాయకులు నరసింహులు, మారుతి, రంగాచారి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు పంపిణీ

విశాలాంధ్ర - బొమ్మనహాల్ : మండలంలోని గోవింద వాడ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు శనివారం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సోమనాథ్ గౌడ్ సొంత డబ్బులతో 10,000విలువ చేసి చీపురు లు డ్రైనేజీలో కూడిక తీసే పనిముట్లు పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నా వంతుగా తెలుగుదేశం పార్టీ తరఫున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ జి వన్నూరు స్వామి, బంగి లోకేష్, మాజీ ఎంపిటిసి మునిస్వామి, గంగా రాజ్, మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప, ఆ దె ప్ప, నటరాజ్, వెంకటేశులు, సోమశేఖర్, భాస్కర్, రంగన్న,హనుమంతు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

టిసిఎస్‌కు ఎంపికైన అనంత విద్యార్థులు

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాల ఆధ్వర్యంలో టిసిఎస్ కంపెనీ అనంతపురం జిల్లాలో డిగ్రీ పూర్తి చేసిన వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు 900మంది హాజరు కాగా ప్రతిభ వంతులు 300 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.వి. మూర్తి రావు ఖోకలే తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎం. అనంత రాముడు, డైరెక్టర్ రమేష్ నాయుడు, కంపెనీ హెచ్ఆర్ టీం అవినాష్, స్కిల్ డైరెక్టర్ సురేంద్ర నాయుడు అభినందనలు తెలిపారు.

ప్రతిభ కనబరిచిన దేవికి నగదు పురస్కారం

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతూ ఇంటర్మీడియట్ బైపిసి గ్రూప్‌లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 975 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిన దేవి అనే విద్యార్థినిని ఘనంగా సన్మానించి 50 వేల రూపాయల నగదు పురస్కారాన్ని అందజేశారు. శనివారం అనంతపురంలో జరిగిన జగనన్న ఆణిముత్యాల కార్యక్ర మంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమి, మంత్రి ఉషశ్రీ చరణ్, జడ్పీ చైర్మన్ గిరిజమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి, అనంతపురం మేయర్, డిప్యూటీ మేయర్ జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారులు ఆధ్వర్యంలో దేవిని అభినందించి సన్మానించి నగదు పురస్కారం ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మమతను విద్యార్థిని యొక్క తల్లిదండ్రులను ఈ కార్యక్రమంలో ఘనంగా సన్మానించి ప్రశంసించారు.

తాగునీటి సరఫరాతో అతిసార రాలేదు

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : బొమ్మనహాళ్ మండలంలోని బొల్లన గుడ్డం గ్రామంలో అతిసార వ్యాధితో ప్రజలు బాధపడుతున్న విషయం తెలిసిందే. దీంతో త్రాగునీటిని కర్నూలులో పరీక్షించి శనివారం ఆ నివేదికను అనంతపురం ఆర్ డబ్ల్యుఎస్ ఈఈ జవహర్ తెలిపారు. త్రాగునీటితో అతిసారవ్యాధి ప్రభలలేదని తెలిపారు. గ్రామంలో ఈఈ జవహర్తో పాటు శ్రీరామిరెడ్డి పథకం డీఈ శ్రీనివాసులు, ఆర్ డబ్ల్యుఎస్ డీఈ స్టాలిన్, ఏఈ చైతన్యకుమార్ గ్రామంలో పర్యటించి త్రాగునీటి ట్యాంకులను, కొళాయిలను పరిశీలించారు. తాగు నీటితోనే అతిసారవ్యాధి వచ్చి ఉంటుందని అందరూ భావించారని, అయితే జిల్లా ఆహార భద్రతాధికారి రామచంద్ర గత మూడురోజుల క్రితం త్రాగునీటి శాంపుల్స్ సేకరించి కర్నూలులో పరీక్షించారన్నారు. అయితే త్రాగునీటితో అతిసారవ్యాధి. రాలేదని తేలిందన్నారు. ఫుడ్ పాయిజన్ వల్ల జరిగిందేమో అరాతీస్తున్నట్లు వారు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి లోకేష్, సర్పంచ్ గాదిలింగ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతుల దుర్మరణం

విశాలాంధ్ర - ఉరవకొండ : అనంతపురం - బళ్లారి ప్రధాన రహదారి పెన్నహెూబిలం వంతెన సమీపంలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు నాగరాజు, స్వాతి అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు చిన్నారుల్లో హేమంత్ అనే చిన్నారికి కాలు విరగ్గా భాను ప్రకాష్ అనే బాలుడికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో ఉరవకొండకు తరలించారు. మృతులది అనంతపురం పట్టణంలోని మారుతినగర్ అని బంధువులు తెలిపారు. కనేకల్‌లో జరిగిన ఓజాతరకు వెళ్లి తిరిగి అనంతపురంకు కుటుంబ సభ్యులతో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ఈ సంఘటన జరిగిం ది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.గాయాలైన చిన్నారులను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉరవకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారయ్యాడు.

పశువుల భీమాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - శింగనమల : మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో వైయస్సార్ పశువుల భీమా పథకం గురించి అవగాహనా కార్యక్రమం శనివారం నిర్వహించారు. శింగనమల పశు సంవర్తక శాఖ సహాయ సంచాల కులు డాక్టర్ జి పద్మనాభం అధ్యక్షతన జరిగింది. ఆహ్వానితులుగా సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ సుబ్రమణ్యం, పశు సంవర్తక శాఖ అనంతపురం డివిజనల్ ఉపసంచాలకులు డాక్టర్ రమేష్ రెడ్డిలు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ అందరూ పాడి, రైతులకు, గొర్రెల కాపరులకు, పశువుల భీమా గురించి అందరికీ చేరవేయాలనే ఉద్దేశ్యంతో ఈ అవగాహన సమావేశం నిర్వహిం చడం జరిగినదని, గొర్రెల కాపరులు తమ పశువులకు, గొర్రెలకు, మొత్తం ప్రీమియంలో 20 శాతం మాత్రమే చెల్లించి బీమా చేసుకునే అవకాశం కలదని, మిగతా ప్రీమియం 80శాతం లో 40శాతం కేంద్ర ప్రభుత్వం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి, పశు వులకు భీమా వర్తించేటట్లు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దారిద్ర్య రేఖకు ఎగువకు ఉన్నటు వంటి లబ్ధిదారులు మాత్రం పశు బీమా ప్రీమియంలో 50 శాతం చెల్లించవలసి ఉంటుందని, వెస్ట్ నరసాపురం సర్పంచ్ వెంకటరాముడు, ఎంపీటీసీ ఉమాదేవి, వైసిపిరైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్‌వి నారాయణ, ఏపీవో నారాయణ స్వామి, శింగనమల గార్లదిన్నె మండలంలోని గోపాల మిత్రలు, ఏహెచ్ఏలు డాక్టర్లు ప్రగతి శీల పాడి రైతులు గొర్రెల కాపరులు రైతులు హాజరయ్యారు.

కబ్జాకోరుల బెదిరింపులే వంశీ ఆత్మహత్యకు దారితీశాయి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : నగరంలోని కమలానగరలో నివాసమున్న వంశీ ఆత్మహత్యకు కారణమైన ఖబ్జాదారులు, రెవెన్యూ అధికారి పై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వంశీ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జాఫర్ మాట్లాడుతూ వంశీ గుంటూరు జిల్లా నుండి అనంతపురానికి వచ్చి ఇరవై ఏళ్ల కిందట కొనుగోలు చేసిన భూమిపై ఖబ్జాదారులు కన్నేసి బెదిరింపులకు పాల్పడ టంతోనే తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని దీంతో వంశీ బలవన్మరణానికి పాల్పడ్డాడన్నారు. గుంటూరు జిల్లా చిన్నపలకల పల్లి గ్రామానికి చెందిన తుమ్మల వంశీ ముప్పై ఏళ్ల క్రితం డీఈవో కార్యాలయం ఎదుట ప్రింటింగ్ ప్రెస్, పాఠశాల ఉపకరణాల వ్యాపారం చేస్తూ జీవనం సాగి స్తున్నాడన్నారు.2003లో అనంతపురం గ్రామీణ మండలం కురుగుంట గ్రామ సమీపంలో సర్వే నంబర్ 102/113లో 5.68 ఎకరాల భూమిని కొనుగోలు చేసి తన భార్య సుభాషిణి పేరు మీద రిజిస్టర్ చేయించుకున్నాడన్నారు.భూమికి సంబంధించిన పట్టాదారు పాసు బుక్ ఆన్లైన్లో నమోదయ్యాయని అయితే వంశీ భూమిపై కన్నేసిన బుల్లెట్ బాబు, సర్దార్ ఖాసీంలు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూమి తమదేనంటూ పలుమార్లు వంశీని బెదిరించారన్నారు. అంతేకాకుండా భూమిలోకి రానివ్వకుండా ఇబ్బందులు పెట్టారని ఈ విషయంపై అనంతపురం గ్రామీణ పోలీసులకూ ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్నారు. రెవెన్యూ అధికారులను సంప్రదించి రూరల్ మండలం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విష్ణు దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకుండా పోయిందన్నారు.భూమికి సంబంధించిన అసలైన డాక్యుమెంట్లు ఉన్నాయని చెప్పినా ఆర్ఎస్ఐ సైతం కబ్జారాయుళ్లకు వత్తాసు పలుకుతూ సహకరించక పోగా బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు.దీంతో కొన్ని నెలలుగా రెవెన్యూ అధికారులు,పోలీసుల చుట్టూ తిరిగి వంశి న్యాయం జరగకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆదర్శ అపార్టుమెంట్లోని తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు.కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచార మివ్వడంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు గదిలో సూసైడ్ నోటును స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోందన్నారు. అందులో వున్న భూకబ్జా రాయుళ్ల పేర్లతోపాటు ఆర్ఎస్ఐ విష్ణు పేరును ప్రస్తావించారని వీరిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. వంశీ కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సహయ కార్యదర్శులు రమణ, అల్లిపీర, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై 3,500 కోట్లు భారమా ?

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్ : సర్దుబాటు చార్జీలు, ట్రూ అఫ్ చార్జీ 1 పేరుతో ప్రజలపై గుదిబండ మోపుతున్న జగన్ ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు బిగిస్తున్న మీటర్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయదుర్గం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కోట్రెష్ మాట్లాడుతూ ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టు అవినాష్ రెడ్డికి, ఆదానికి కట్టబెట్టిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన 4సంవత్సరాల పాలనలో నాలుగేళ్లలో ఏడుసార్లు కరెంటు బిల్లులు పెంచిన ఏకైక ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం, అదేవిధంగా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటంటూ కొత్త విధానాన్ని తీసుకొచ్చి ఒక కోటి 89లక్షల మందికి వినియోగదారుల పైన 3500 కోట్ల భారాన్ని వేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం.37 వేల రూపాయలు ఒక్కొక్క మీటర్ పై వసూలు చేస్తున్నారు. ఈ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ రాజస్థాన్లోనూ చండీగఢ్లోనూ ఒక్కొక్క దానికి 7900 రూపాయలు ఉంటే, ఇక్కడ మాత్రం జగన్ ఒక్కో మీటర్ పైన 37 వేల రూపాయలు ప్రజల పైభారం మోపి నడ్డి విరిచే విధంగా వసూలు చేస్తున్నారని ఆగ్రహంచేశారు. అవినాష్ రెడ్డి పేరుపై ఉన్న కాంట్రాక్టు షిరిడి సాయి కాంట్రాక్టు అప్పచెప్పారు. ఆదానీ కంపెనీ కూడా అప్పజెప్పారన్నారు. అయితే ఇతర రాష్ట్రాల్లో అమలుపరచిన ఈ స్మార్ట్ మీటర్ల వినియోగదారులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు.అలాంటి స్మార్ట్ మీటర్లు కూడా ఆంధ్రలో అమలుపరిచేందుకు ప్రభుత్వం పూనుకుంది. కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో విద్యుత్ సంస్కరణలు పెట్టి వ్యవసాయ పంపుసెట్లకి మీటర్లు బిగించేందుకు అమలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి ప్రయత్నాలు చేస్తున్నప్ప టి కి బిజెపి పాలిత బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటివరకు వ్యవసాయ పంపుసెట్లకు మోటర్లు బిగించడానికి అంగీకరించడం లేదని తెలిపారు. ఆయా రాష్ట్రాలలో ప్రజా వ్యతిరేకత పూర్తిగా ఉంది. అయితే నరేంద్ర మోడీకి అత్యంత సన్నిహితుడైన జగన్మోహన్ రెడ్డి వ్యవసాయ పొలాలకు పంపుసెట్లకు మీటర్లు బిగించేందుకు ముందుకు వచ్చి అమలు చేస్తున్నారు. ఇంటింటికి స్మార్ట్ మీటర్లు, డీజిల్ ,పెట్రోల్, వ్యాట్ ,భూమి పన్ను ,ఇంటి పన్ను ,చెత్త పన్ను, ఇలా అనేక వాటిపై ధరలు పెంచి విద్యుత్ షాక్ కంటే విద్యుత్ బిల్లుల షాక్ అయ్యే విధంగా ఉంది. ఈ విధానాన్ని రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము. వీటిపై సోమవారం ఉదయం 10గంటలకు ఏపీ ఎన్జీవో కార్యాలయం లో వామ పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు,విద్యార్థి యువజన సంఘాలు, కార్మిక సంఘాలు, కుల సంఘాలు, ఈ సమావేశాల్లో పాల్గొనాలని తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, సుజాతమ్మ, తిప్పేస్వామి,అంజి,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి

విశాలాంధ్ర - ఉరవకొండ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ప్రైవేట్ విద్య సంస్థలు చేస్తున్న ఫీజులు దోపిడీలను అరికట్టాలని జీవో నెంబర్ 142 అమలు చేయాలని ఫీజులు నోటీస్ బోర్డులో పొందుపరచాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్య దర్శి చిరంజీవి డిమాండ్ చేశారు. శనివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యాశాఖ ని బంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు ఫీజులను అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఉరవకొండ పట్టణంలో కొంతమంది ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విద్యను వ్యాపారంగా చూస్తున్నారని పేర్కొన్నారు. బహిరంగంగానే కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీని చేస్తున్న విద్యశాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు.విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయకుండా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ తదితర మెటీరియల్ అంత ఆయ పాఠశాలల్లో కొనుగోలు చేయాలని బయట కొనుగోలు చేసిన పు%జూ%స్తకాలు పాఠశాలలో ఉపయోగపడవని చెప్పి ఒక్కో విద్యార్థి నుంచి 10వేలు రూపాయలు వరకు వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 25 శాతం ఉచిత నిర్బంధ విద్యను అములు చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించాలని నిబంధనలను తక్షణమే అమలు చేయాని అక్రమాలకు పాల్పడిన పాఠశాలలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

ఆణిముత్యాలకు కస్తూర్భాలో బహుమతులు

విశాలాంధ్ర-యాడికి : పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ శ్రేణి మార్కులతో పాసైన ముగ్గురు విద్యార్థినులు జగనన్న ఆణి ముత్యాలు కార్యక్ర మానికి ఎంపికైనట్లు కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయ ప్రత్యేక అధికారిణి నిర్మల పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ వో మాట్లాడుతూ అత్యుత్తమ మార్కులు సాధించి జగనన్న ఆణి ముత్యాలు కార్యక్రమానికి మన పాఠశాల బాలికలు ఎంపిక కావడం సంతోషదాయకం అన్నారు. కష్టపడి చదివి, మంచి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవా లన్నారు. అనంతరం 598 మార్కులు సాధించిన ఎం. కీర్తికి రూ. 3 వేలు నగదు బహుమతితో పాటు గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం వేములపాడు సర్పంచి ఓ%శీ%కారమ్మ చేతుల మీదుగా అందజేశారు. రూ. 2వేలు నిర్మలకు, వేయి రూపాయలు స్పందనకు అందజేశారు. టీచర్ లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నైపుణ్య ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలి

విశాలాంధ్ర - జెఎన్‌టియుఏ : బీటెక్ విద్యార్థిలు నైపుణ్య ప్రమాణా లను మెరుగుపరుచుకోవాలని ఈవై జిడిఎస్ బెంగు ళూరు, మిట్స్ పూర్వ విద్యార్థి షణ్ముఖ సాయి పేర్కొన్నారు. కళాశాలలో కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఇంటర్వ్యూలో కంపెనీలు అనుసరించి ప్రశ్నలు, బావ వ్యక్తీకరణ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, సబ్జెక్టు పై పట్టు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

స్టోన్ ప్లాంటేషన్ పనుల తనిఖీ

విశాలాంధ్ర-రాప్తాడు : మండలవ్యాప్తంగా రీసర్వే పూర్తయిన వ్యవసాయ పొలాల్లో స్టోన్ ప్లాంటేషన్ పనులు పూర్తి చేయాలని రీసర్వే ఏడీ రూప్లానాయక్ సూచించారు. గాండ్లపర్తి గ్రామంలో జరుగుతున్న స్టోన్ ప్లాంటేషన్ పనులను శనివారం తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీనరసింహ, మండల సర్వేయర్ సాకే రామాంజినేయులు ఉన్నారు.

డిఐజి, ఎస్పీని కలిసిన ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ : అనంతపురం డిఐజి అమ్మి రెడ్డిని, మరియు జిల్లా ఎస్పీ శ్రీనివాసులను శనివారం ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. సీనియర్ నాయకులు తిప్పారెడ్డి పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో మహిళల నిరసన

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం ఎదుట శనివారం సీపీఐ నియోజకవర్గ నాయకులు ఎంబి చెన్నరాయుడు ఆధ్వర్యంలో సుం కులమ్మ దేవి కాలనీవాసులు ఖాళీ బిందెలతో నిర సన తెలిపారు.పార్టీ నాయకులు చెన్నారాయుడు మాట్లా డుతూ దాదాపు పది రోజుల క్రితం నుంచి100 కుటుం బాలు నీటి కోసం ఇక్కట్లు పడుతున్నారు. గ్రామంలో తాగునీరు సరఫరా చేసే మోటారు పని చేయడం లేదని, విద్యుత్ సరఫరా అంతరాయం వుంది అని, నానా అవస్థలు పడుతున్నారు. అసలే వేసవి కాలం కావడంతో గుక్కెడు నీరు దొరకకపోవడంతో కష్టంగా ఉంది అని కాలనీ వాసులు తెలిపారు. చీకలగురికి గ్రామంలో ఎస్సీ కాలనీలో నెల రోజులుగా నీటి సరఫరా కాకపోవడంతో ఎస్సీ కాలనీ వాసులు చెరువు బోరు నుండి ప్రాంతాల్లోని పొలాల్లో ఉన్న నేలబావులను బిందెలు పట్టుకుని వెళ్లి తెచ్చుకుంటు న్నామంటూ మహిళలు ఆవేద నను వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు రాకపోవడంపై అధికారు లకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు చెబుతున్నారు.తరుచుగా మోటారు పాడైపోతుండడంతో తాగునీటి కష్టాలు మాకు తప్పడం లేదంటూ వాపోతున్నారు. అధికారులు తక్షణ మే తాగునీటి మోటారుకు మరమ్మతులు చేపట్టి నీరు సరఫరా చేయాలని కోరుతున్నారు.దీనిపై పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా వివరణ కోరగా ఈ సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ ధనుంజయ దృష్టికి తీసుకెళ్లానని సమస్యను సత్వరమే పరిష్కారం చేస్తానని తెలిపారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు తోడ్పడండి

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన కార్యక్రమం పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా జూన్ 26 నుంచి జులై 16 వరకు జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వీరబ్బాయి తెలిపారు. అదే విధంగా ఈ కార్యక్రమ నిర్వహణలో ఆశా కార్యకర్తలు మరియు కుష్టు వ్యాధి సర్వే వాలంటీర్లు ప్రతిరోజు 20నుంచి 35ఇళ్లను సర్వే నిర్వహించి ఇంటిలోని సభ్యులకు కుష్టి వ్యాధి గురించి అవగాహన కల్పించి అనుమానితులను గుర్తించాలన్నారు. అనుమానిత లక్షణాలున్న వారిని గ్రామాలకు దగ్గరలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులకు పరీక్ష నిమిత్తం పంపాలని తెలిపారు. వ్యాధి నిర్ధారణ జరిగితే అక్కడినుండి పట్టణ ఆరోగ్య కేంద్రమునకు రిఫర్ చేసి వైద్యం అందించాలని పేర్కొన్నారు. ఈ కుష్టు వ్యాధి చికిత్స కు వైద్యం ఉచితంగా అందించబడుతుందని తెలిపారు. కుష్టు వ్యాధి వల్ల అంగవైకల్యం పొందిన వ్యాధిగ్రస్తులకు అంగవైకల్యం సరి చేయుటకు పలమనేరు (ఏమ్మస్ హాస్పిటల్) ఆసుపత్రిలో చికిత్స అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అక్కడ వారికి చికిత్సలో భాగంగా ఆపరేషన్ నిర్వహించిన తర్వాత 12 వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో' ఆర్డినేషన్ కమిటీ సభ్యులందరూ పాల్గొని తమ అభిప్రాయాలు సలహాలు సూచనలు తెలిపారు. డాక్టర్ సుజాత, డాక్టర్ చెన్నకేశవులు, డాక్టర్ అనుపమ జేమ్స్,డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ కృష్ణవేణి, జిల్లా పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఖచ్చితంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-రాప్తాడు : ప్రభుత్వ సంక్షేమ పథకాల మంజూరుకు అర్హులై ఉండి ఇప్పటివరకు పథకాలు అందని వారికి కచ్చితంగా మంజూరు చేస్తామని ఎంపీడీఓ సాల్మన్, తహశీల్దార్ లక్ష్మీనరసింహ తెలిపారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం మండల స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వాలంటీర్లు ప్రతి ఒక్క ఇంటి దగ్గరికి వెళ్లి వారికి సురక్ష కార్యక్రమం గురించి తెలియజేయాలని, వారు అర్హులై ఉంటే వారికి పథకాలు వచ్చేలా సంబంధిత అధికారికి తెలియజేసి వారి పథకాలు అందేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ పెద్ద శ్రీనివాసులు, ఆర్ఐ హేమావతి, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

పార్టీ అండగా ఉంటాం

విశాలాంధ్ర-కనేకల్లు : మండలంలోని హులికేరా గ్రామం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ కార్యకర్త బషీర్ ఇటీవల యాంజియోగ్రం (గుండె) ఆపరేషన్ చేయించుకుని హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయినా అనంతరం వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన అనంతపురం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ కాపు భారతి, అనంతరం ఆమె బషీర్ తో మాట్లాడుతూ అధైర్య పడవద్దని, ఆరోగ్యం బాగా చూసుకోవాలని తెలియజేశారు. నీకు మేము అలాగే మన పార్టీ అండగా ఉంటామని ధైర్యం చెప్పడం జరిగింది. బషీర్ మాట్లాడుతూ మీరు నన్ను పరామర్శించడానికి వచ్చినందుకు ధన్యవాదములు అని అక్క తెలియజేసారు. కణేకల్ టౌన్ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, హులికేరా సర్పంచ్ రవి, సీనియర్ నాయకులు రవిప్రకాష్ రెడ్డి, బాబు రెడ్డి, గోపులాపురం సర్పంచ్ ప్రకాష్ చౌదరి, రఘు, లోకేష్, హులికేరా వాలంటీర్ సురేష్ కుమార్, మూర్తి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 18 జూన్ 2023

భూ సర్వే కి రైతులు సహకరించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువురెవిన్యూ పొలంలో ఈనెల 19వ తేదీ నుండి భూముల రీ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు రైతులు ఉపయోగించుకోవాలని డివిజన్ సర్వేర్ శేఖర్, విఆర్వోలు వేణుగోపాల్, శ్రీనివాసులు తెలిపారు. గ్రామ సచివాలయం ఒకటిలో శనివారం రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి

భూ సమస్యలను పరిష్కరించాలని తెలిపిందని, ఇందుకు రైతులు వారి పొలాల వద్దకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సురేష్,సచివాలయ సర్వేయర్లు దాదు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: జగనన్న సురక్ష కార్యక్రమములో భాగంగా గ్రామాల్లో అధికారులు సచివాలయ ఉద్యోగులు వాలంటరీలు పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరించాలని మండల స్పెషల్ ఆఫీసర్ శివరంగా ప్రసాద్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని 13 సచివాలయ ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శులు వాలంటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 23 నుండి జూలై 23వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలన్నారు. అలాగే గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్లి ఈ పథకం గురించి వివరించాలన్నారు ప్రజలకు కావాల్సిన ఆదాయపు సర్టిఫికెట్ కులం మరణ ధ్రువీకరణ పత్రాలను సచివాలయాల ద్వారా అందించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. మండలానికి రెండు టీములుగా ఏర్పాటు చేశామని, ఉపాధి హామీ పనులకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జాబ్ కార్డు లేకపోతే వారి నుండి దరఖాస్తులు స్వీకరించి అందించాలన్నారు. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జగనన్నకు చెబుదాము ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు. మండలంలో వివిధ దేశాలలో ఉన్న ఇంటి నిర్మాణాలను పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిద్ధారెడ్డి, తాహసిల్దార్ రామాంజనేయరెడ్డి, మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, కార్యదర్శులు, వాలంటరీలు పాల్గొన్నారు.

ఏపీ ఐసెట్ లో సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ కళాశాలలో తృతీయ

సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న బీఎస్సీ విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఏపీ ఐసెట్ పరీక్షల్లో సత్తా చాటారని శనివారం ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కే తరుణ్ (5052 ర్యాంకు), బి. సురేష్ (8750 ర్యాంకు), ఎన్.శివ (13144 ర్యాంకు), కే. ప్రవీణ్ (25411 ర్యాంకు), టి. శ్యామ్ (16842 ర్యాంకు), జి. దస్తగిరి (25400 ర్యాంకు), ఆర్.బాబు (31000 ర్యాంకు), ఎం. జాహ్నవి (11455 ర్యాంకు), పి. మదన్మోహన్ రెడ్డి (14920 ర్యాంకు) సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముసలి రెడ్డి తో పాటు అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని కూరగాయల మార్కెట్ ఆవరణంలో శనివారం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అదనపు మినిస్టర్ రాజలక్ష్మి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు ఐక్యంగా కృషి చేద్దామని మాజీ ఏజీపీ సుదర్శన్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు పిల్లలను ఎట్టి పరిస్థితులలోనూ పనుల్లోకి పెట్టుకోరాదని, అలా పెట్టుకుంటే చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉండి ఆయా వర్గాల పిల్లల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, ఉచితంగా విద్య, వసతి తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. పిల్లలు ఎప్పుడూ బడుల్లోనే ఉండాలని, న్యాయస్థానంలో ఆర్థిక వెనుకబాటు ఉన్న వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో న్యాయవాదులు కళావతి, నవేరా కృష్ణమూర్తి, లోక్ అదాలత్ శారద తోపాటు తదితరులు పాల్గొన్నారు.

చీనీ మొక్కల పెంపకము ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని మల్కాపురం పంచాయతీ లోని మల్కాపురం గ్రామంలో నరసింహారెడ్డి పొలం నందు చీని మొక్కల పెంపకం కొరకు గుంతలు త్రవ్వి ,భూమి పూజ ను ఎంపీడీవో సౌజన్యకుమారి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా, వివిధ రకాల పండ్ల తోటల పెంపకం కొరకు, ప్రోత్సాహం అందిస్తోందని ఐదు ఎకరాల లోపు భూమిగల చిన్న, సన్నకారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే ఎంతోమంది రైతులు లబ్ధి పొందడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అనిల్ కుమార్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, ప్లాంటేషన్ సూపర్వైజర్ శంకర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జూదరులు అరెస్ట్

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: చిలమత్తూరు పంచాయితీ పరిధిలోని సంజీవరాయనపల్లి గ్రామ సమీపంలో శనివారం ఎస్సై శ్రీనివాసులు సిబ్బందితో కలిసి తనిఖీ చేయుటకు వెళ్లగా, 4మంది జూదరులు పట్టుబడ్డారు వారి వద్ద నుండి, 2,ద్విచక్ర వాహనాలు, రూ 18,000 నగదు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.

దాతృత్వమును చాటిన కౌన్సిలర్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని పార్థసారధి నగర్ లో నివాసముంటున్న ఎర్రజోడు సోమశేఖర్ శుక్రవారం రైలు ప్రమాదంలో మృతి చెందాడు. మృతి చెందిన కుటుంబం చాలా పేద కుటుంబమని తెలుసుకొని ఆ వార్డు కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తం రెడ్డి అంత్యక్రియలకు గాను ఐదువేల రూపాయల నగదును ఇస్తూ, తన దాతృత్వమును చాటుకున్నారు. అనంతరం గోర కాటి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి పేద వాళ్లకు ఏదో ఒక రూపాయి నా సహాయాన్ని అందించినప్పుడే మానవతా విలువలు పెరుగుతాయని, సమాజంలో మంచి వ్యక్తిగా గుర్తింపబడుతాడని తెలిపారు. తన వార్డులో పేదవాళ్లకు గాని,శుభ, అశుభ,ప్రమాదము తదితర కార్యక్రమాలకు తన వంతుగా సహాయాన్ని అందించే దిశలో ఎల్లప్పుడూ ఉంటానని తెలిపారు.

వైసీపీ ప్రభుత్వంతోనే పేదల సంక్షేమం

విశాలాంధ్ర-బుక్కపట్నం: వైసిపి ప్రభుత్వంతోనే పేద ప్రజల సంక్షేమమే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం పేదలకు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సమస్యలు తెలుసుకొని కొన్ని వాటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసమే వైసిపి ప్రభుత్వం పని చేస్తుందని అందుకోసం నవరత్నాల్లో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా సంక్షేమ పాలన సాగిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వా లు అభివృద్ధి చేసింది శూన్యమని వైసిపి ప్రభుత్వంలోనే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ నాగలక్ష్మి రాజు, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ పార్వతి,తహసి ల్దార్ కరుణాకర్,ఎంపీడీవో శ్రీనివాసులు, నాయకులు రామలింగారెడ్డి,మల్లికార్జున, పతాంజలి, నాగభూషణం, నారాయణ స్వామి, హనుమంత రెడ్డి,పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

In The Court Of The Senoir Civil Judge - Dharmavaram
I.A. No. 109/2023 O.S. No. 76/2015

Between:
S.Pullamma $ anothers .... Petitioners/Plaintifts
V/S
M/S Bharathi Buildres
Rep.by its Mg.P.K.Pichi Reddy $ others .....Respodents/Defendants

NOTICE

R.36. N.Narayana Reddy S/o N.Thimma Reddy ,R.37. N.Anjali D/o N. Narayana Reddy (Minor), R.38. N. Rakshitha D/o N. Narayana Reddy (Minor) ,R.37 $ R.38 are Minors Rep. by its Natural Gurdain Father ,N. Narayana Reddy, all are Residing at Gunthapalli Village, Kanagana Palli Mandal.

అయ్యా : రెస్పాండెంట్స్ నెం. 36 నుండి 38 అయిన మీపైన పై తెలిపిన పిటీషనర్స్ పై కోర్టు నందు పిటిషన్ వేసి ఉన్నారు. పై కోర్టు వారు పై పిటిషన్‌ను 21-06-2023వ తేదికి వాయిదా వేసియున్నారు. కావున పై తేదీన మీరు ప్రత్యక్షముగా కానీ, వకీలు ద్వారా కానీ ఉదయం గం॥10-30లకు పై కోర్టు నందు హాజరు కావలెను. లేనియెడల పై కోర్టు వారు మీ పరోక్షంగా పై పిటిషన్‌ను తీర్మానించెదరని తెలువడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు) వాయిదా తేది : 21-06-2023

డి.విజయరాఘవేంద్ర , బి.ఏ.,ఎల్.ఎల్.బి. , అడ్వకేట్ - ధర్మవరం

చదువుకు పేదరికం అడ్డు కాకూడదు

విశాలాంధ్ర-ధర్మవరం: చదువుకు పేదరికం అడ్డు కాకూడదని, అందుకే ప్రభుత్వం పేద విద్యార్థులను ఆదుకుంటూ ఆణిముత్యాలుగా తయారు చేయడం జరుగుతుందని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ మా కళాశాలలో జగనన్న ఆణిముత్యాలు లో భాగంగా పుట్టపర్తిలో కలెక్టర్ అరుణ్ బాబు మడకశిర ఎమ్మెల్యే తిప్పే స్వామి చేతులు మీదుగా ఎంపీసీ గ్రూప్ పి వర్షిక బైపిసి గ్రూప్ అనే విద్యార్థినిలు కు ప్రభుత్వం ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు నగదు తో పాటు పాటు, సీల్డు, ప్రశంసా పత్రమును అందజేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం పుట్టపర్తి నుంచి వచ్చిన ఆ విద్యార్థులను కళాశాలలో విద్యార్థుల నడుమ అభినందన సభలో శుభాకాంక్షలు తెలియజేశారు.కళాశాలను తనిఖీ చేసిన ఆర్జెడి రవి.... పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను శనివారం ఆకస్మికంగా రీజనల్ జాయింట్ డైరెక్టర్ రవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న నాడు నేడు పనులు, అడ్మిషన్లు, రిజిస్టర్ మీద సమీక్ష చేసి ప్రిన్సిపాల్, అధ్యాపకులకు దిశా నిర్దేశాలను చేశారు. అంతేకాకుండా అధ్యాపకుల టీచింగ్ డైరీలను పరిశీలించారు. చదువు పట్ల విద్యార్థులందరికీ న్యాయం చేసేలా తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఓ.. సురేష్ బాబు, డివి ఈవో.. రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతరెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

వసతులు లేని పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల కేంద్రంలోని స్థానిక దేవరాయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విధ్యా హక్కు చట్టం ప్రకారం కనీస మౌలిక వసతులు లేకపోయిన పెద్ద ఎత్తున ప్రచారం చేసుకొంటూ విద్యార్థుల తల్లితండ్రుల నుండి ముక్కు పిండి ఫీజులు వసుళ్లు చేస్తూ మాయ చేస్తున్న దేవరాయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి జేఏసి నాయకులు శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధ్యాహక్కు చట్టాన్ని తూట్లు పొడుస్తూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదోడ్లు లేకపోయిన ఆట స్థలం లేక పోయిన,అగ్గిపెట్టెలు లాంటి ఇరుకు గదులు నిర్మించిన కనీసం అగ్నిమాపక శాఖ నుండి అనుమతులు లేకపోయిన హేర్భాటంగా పాఠశాలను నడుపుతున్నారని, ఇలాంటి ప్రయివేటు విధ్యాసంస్థలపై చర్యలు తీసుకోవల్సిన బాధ్యత మండల విద్యాశాఖ అధికారిపై ఉందని అన్నారు. అయితే విధ్యాశాఖ అధికారి ఈ ప్రయివేటు పాఠశాలపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పలు అనుమనాలకు తావ్విస్తుందని అన్నారు. అంతే కాకుండా పాఠశాలలో హాస్టల్ నడుపుతున్న ఎంఈఓ నిద్రపోతున్నాడని అన్నారు. అసలు ప్రయివేటు పాఠశాలలో హాస్టల్ నడపటానికి అనుమతులు ఎక్కడా ఇవ్వరని అన్నారు. ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు ఈ విద్యా సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక కేరళ టీచర్ లను నియమించుకున్నామని, పెద్ద ఎత్తున బోర్డులు వేసుకొని విద్యార్థుల తల్లి తల్లిదండ్రులను మాయ చేస్తున్నారని అన్నారు. స్థానిక బాషలో ప్రావీణ్యం ఉన్న వారిని అర్హులను ఉపాధ్యా యులు గా నియమించుకోవాలన్ననిబంధనలు తుంగలో తొక్కిన పట్టించుకోలేదన్నారు. అసలు స్థానిక బాష రానివారు స్థానిక విధ్య పై అవగాహణ లేని వారు పిల్లలకు ఏమి నేర్పుతారో సమాదానం చెప్పాలన్నారు. విద్యార్థుల తల్లి దండ్రులను మోసం చేసి ప్రభావితం చేసేలా చేసిన బోర్డులను తొలిగించాలని డిమాండ్ చేశారు. విధ్యార్థి జేఏసి నాయకులు సంపత్ కుమార్, బాబావలీ, చంద్రశేఖర్ రెడ్డి, రవికుమార్, నాగభూషణం, వెంకటాపురం అభీ, హర్ష కుమార్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షా షెడ్యూల్ ప్రకారం చేపడతాం

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లాలో జగనన్న సురక్షా కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం చేపడతామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వివరించారు. శనివారం విజయవాడ నుంచి జగనన్న సురక్షా కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో ముఖ్యమంత్రి కార్యాలయ అదనపు కార్యదర్శి భరత్ గుప్తాతో కలిసి ముఖ్యమంత్రి కార్యదర్శి రేవు ముత్యాలరాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 32 మండలాల పరిధిలో జూలై 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జగనన్న సురక్షా కార్యక్రమాన్ని చేపట్టేందుకు అవసరమైన ప్రణాళిక రూపొందిస్తామన్నారు. జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో తహసిల్దార్ల టీమ్ లు, ఎంపీడీవోల టీమ్ లు, మున్సిపల్ కమిషనర్ ల టీమ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ కొండయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవాని శంకరి, హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రషీద్ ఖాన్, డిఆర్డీఏ పిడి నరసయ్య, డ్వామా పిడి రామాంజనేయులు, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, ఏపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా ఉద్యానశాఖ అధికారి చంద్రశేఖర్, డీపీఓ విజయ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, సివిల్ సప్లై డిఎం అశ్వర్థ నారాయణ నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎస్.చాంద్ భాష, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పేర్ని నాని మాటలు జాగ్రత్త

విశాలాంధ్ర-ధర్మవరం: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేర్ని నాని ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం మానుకోవాలని, లేకపోతే తాటతీస్తాం అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం చిలకం వారి స్వగృహంలో విలేకరుల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. పవన్ కళ్యాణ్ చెప్పులు ఓ బందర్ కోతి ఎత్తికెళ్ళినట్లు అది గూఢచారి వర్గాల ద్వారా తెలిసిందని, రాజకీయంగా పేర్ని నాని ఎదగాలంటే, తొలుత మాట్లాడే పద్ధతిని నేర్చుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రకటనలు ప్రకటించి, అధికారంలోకి వచ్చిన తర్వాతనే నీకు మంత్రి పదవులు ఇచ్చారన్న విషయం మరువరాదని తెలిపారు. మంత్రి పదవి పోయి మతిభ్రమించి పవన్ పై లేనిపోని విమర్శలకు దిగుతున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల కష్టాలను తెలుసుకునేందుకే వారాహి ఈ యాత్ర చేస్తున్నారని తెలిపారు. ఈ యాత్ర వైసీపీ నాయకుల గుండెల్లో వణుకు పుట్టిస్తోందని తెలిపారు. మిమ్ములను తిట్టడానికి మా పవన్ కళ్యాణ్ అక్కర్లేదని మా కార్యకర్తలే చాలు అని తెలిపారు. వైసీపీ గూండాలను ఎదుర్కొనే సత్తా ఒక్క పవన్ కళ్యాణ్ కి ఉందని తెలిపారు. వైయస్సార్ సిపి మంత్రులు, నాయకులు మాట్లాడే పద్ధతిని నేర్చుకుంటే బాగుంటుందని తెలిపారు.

వాలంటీర్లకు వార్నింగ్

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శనివారం మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, తాసిల్దార్ వెంకటరెడ్డి, ఎంపిడిఒ. మునెప్ప, ఈ ఓ ఆర్ డి. నసీమా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలన్నదే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని, దీనిలో ముఖ్యమైన బాధ్యత వాలంటర్ దేనని, ప్రతి వాలంటీర్ వారికి సంబంధించిన 50 గడపలలో ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలను ఏవి పరిష్కరించాం, ఏవి పరిష్కరించలేకపోయాం, ఎందుకు పరిష్కరించలేకపోయామో వాటిని ఆరాతీసి తెలుసుకొని సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఏ ఒక్క లబ్ధిదారునికి అన్యాయం జరగకుండా ప్రభుత్వ పథకాలు అందేలా తగు చర్యలు తీసుకోవాలని, కొంతమంది వాలెంటీర్లు ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందకుండా, తమ స్వార్థాలకు ఉపయోగించుకుంటున్నారని, ప్రజల పట్ల ఏ వాలంటరీ అయితే అజాగ్రత్త వహిస్తారో అట్టివారిని ఉపేక్షించేది లేదని, వెంటనే వారిని తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. స్పెషలాఫీసర్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాలోనే అమడగూరు మండలంలోని ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందించడంలో వాలంటీర్లు వెనుకబడ్డారని, ప్రజల సమస్యలు ఎన్నో తమ దృష్టికి వస్తున్నాయని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుబాటులో నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్క వాలంటీర్ శ్రద్ధగా పనిచేస్తేనే మండలానికి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని కౌలు రైతులు ప్రతి ఒక్కరూ వీఆర్వోల ద్వారా సి. సి. ఆర్. కార్డులను పొందాలని, జనన, మరణాలు ఎక్కడైతే జరుగుతాయో అక్కడే సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పొందాలన్నారు. మండలంలోని వాలంటీర్లు,విఆర్వోలు, పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో విద్యా,వైద్యానికి ప్రాధాన్యత

విశాలాంధ్ర - నల్లచెరువు రూరల్ : నల్లచెరువు మండలం, ఉబిచెర్ల గ్రామ సచివాలయం పరిధిలోని గొర్లవాండ్లపల్లి, గోరంట్ల పల్లి గ్రామాల నందు కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్దారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే కి ప్రజలు పూలమాలలతో, మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన కొన్ని సమస్యలు హౌసింగ్ పట్టాలు, ఇప్పించాలని ఎమ్మెల్యే ని కోరగా రెవెన్యూ అధికారులతో మాట్లాడి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టా ఇచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. సిమెంట్ రోడ్లు వేయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అవసరమైన వాటిని గుర్తించి ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. ఎంపీపీ రమణారెడ్డి , ఎంపీడీవో శకుంతల , వైస్ ఎంపీపీలు నారాయణస్వామి , సర్పంచులు , యూసుఫ్ , గంగాదేవి , ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణం , సింగల్ విండో అధ్యక్షులు జై చంద్రారెడ్డి రెడ్డి , డైరెక్టర్ ఆదిమూర్తి , బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ , జే సి ఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్ , వైఎస్ఆర్సిపి యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి , యనమల హరినాథ్ రెడ్డి , పోలం శివ శంకర్ రెడ్డి , టెంపుల్ చైర్మన్ భాస్కర్ రెడ్డి , మాజీ చైర్మన్ ఆనంద్ రెడ్డి , మాజీ సర్పంచులు రవి కుమార్ రెడ్డి , అక్బర్ , మాజీ ఎంపీటీసీ రమణ ,కో ఆప్షన్ బట్టి హైదరవలి , కె. రమణారెడ్డి ,సెమివుల్లా ,రఫీ , వెంకటరెడ్డి ,ఆకుల శ్రీనివాసులు ,గుప్తా మంజునాథ , వై.రమణారెడ్డి , చిన్నపల్లి హరి , సూర్యనారాయణ రెడ్డి , ఆనంద్ రెడ్డి , పొలం సూర్యశేఖర్ రెడ్డి , ఎం కృష్ణారెడ్డి, వి ఆర్ శంకర్ , ఆది , టైలర్ రామంజి , మల్లిరెడ్డి, వాలంటీర్లు గృహ సారథులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కస్తూర్బా విద్యార్థికి ప్రతిభా అవార్డు

విశాలాంధ్ర-లేపాక్షి: ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ఫలితాలలో

జిల్లా స్థాయిలో మార్కులు సాధించిన లేపాక్షి కస్తూరిబా గాంధీ విద్యార్థి తనుజ కు ప్రతిభ అవార్డును ప్రభుత్వం ప్రకటించింది. శనివారం ఉదయం పుట్టపర్తిలో నిర్వహించిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో జిల్లాలోని కస్తూరిబా పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి లేపాక్షి కస్తూరిబా విద్యార్థిని తనుజాకు ప్రతిభ అవార్డుతో పాటు 50వేల చెక్కును జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు విద్యార్థిని ఘనంగా సత్కరించి అందజేశాడు. అనంతరం ప్రిన్సిపల్ నీలిమాను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పాఠశాలల్లోనే మొదటి బహుమతి లేపాక్షికి అందడంతో ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థి తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మృతి చెందిన వ్యక్తి ఆచూకీ లభ్యం

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణములోని రేగాటిపల్లి రైల్వే గేట్ వద్ద శుక్రవారం ఉదయం 36 సంవత్సరాలు వయసుగల వై సోమశేఖర్ రైలు కింద పడి మృతి చెందిన విషయం తెలిసింది. దీంతో జిఆర్పి పోలీసులు మృతుని ఫోటోను వివిధ వాట్సప్లకు పంపడం జరిగింది. ఈ వాట్సాప్ లో చూచిన కుటుంబ సభ్యులు హుటాహు టిన శనివారం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతి చెందిన వ్యక్తిని మా వ్యక్తిగా గుర్తించడం జరిగిందని జి ఆర్ పి పోలీసులు తెలిపారు. మృతి చెందిన సోమశేఖర్ భార్య నాగవేణి తో పాటు ఒక కూతురు కొడుకుతో నివసించేవాడని, చేనేత వృత్తితో సోమందేపల్లి లో ఉంటూ కొన్ని నెలల తర్వాత ధర్మవరం కు రావడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇక్కడ మధ్యము నకు బానిసై, తెలిసిన, తెలియని చోట అప్పులు చేసి, అప్పులు తీర్చలేక, ఆర్థిక సమస్యలతో కుటుంబ పోషణ భారమై, జీవితముపై విరక్తి చెంది,రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారని రైల్వే పోలీసులు తెలిపారు.ఈ మృతి చెందిన విషయాన్ని మీడియా మిత్రులతో పాటు,వివిధ గ్రూపుల్లో ఉన్న వారు కూడా సహకరించి నందుకు,జి అర్ పి పోలీసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

పశు బీమాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - గోరంట్ల : పాడి పశువులకు, గొర్రెలు మేకలకు ఎద్దులకు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 80 శాతం ప్రీమియం భరిస్తూ నిర్వహిస్తున్న వైయస్సార్ పశు భీమా పై రైతులు అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ సుబ్బదాస్ కోరారు. ఈ సందర్భంగా శనివారం గోరంట్ల మండలంలోని వానవోలు పశువైద్య శాఖ కార్యాలయంలో వైయస్సార్ పశు బీమా పై రైతులకు, పాడి రైతులకు,సిబ్బందికి విధి విధానాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశు భీమా ఆవశ్యకత తో పాటు పశు భీమా ఆవశ్యకత గురించి సూచనలు , సలహాలు చేశారు, అలాగే ఒక ఈత ఈని ఉండాలని, పాడి పశువులు గొర్రెలకు మేకలకు మరియు ఎద్దులకు కూడా బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.ఈ వైయస్సార్ పశు బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భీమా చేయించుకోవాల్సిన రైతులు వెంటనే పశువైద్య శాఖ సిబ్బంది వద్దకు వచ్చి వెంటనే చేయించుకోవాలన్నారు. డిడి.డాక్టర్ పెంచలయ్య, ఏడి,శ్రీనివాసరావు,డాక్టర్ లు సోమందేపల్లి,గోరంట్ల బాలాజీ,చంద్ర శేఖర్ తో పాటు గోపాలమిత్రలు,పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శిల్పాలు, చిత్రలేఖనాలను సందర్శన

విశాలాంధ్రం-లేపాక్షి: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి ఆలయంను

విజయవాడ స్టార్ స్పోర్ట్స్ తెలుగు వాఖ్యాత కల్యాణ క్రిష్ణతో పాటు హిందూపురం అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీధర్ లు శనివారం సాయంత్రం సందర్శించారు.ఆలయంలోని శిల్పాలు, చిత్రలేఖనాలను తిలకించి ఆనందం వ్యక్తం చేసారు. అనంతరం ఆలయంలోని దుర్గాదేవి, వీరభద్రస్వాముల వారికి విశేషంగా పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయం గురించి తెలుసుకుని వ్యక్తం చేసారు. స్థానికి ఫిజికల్ డైరెక్టర్ సురేష్ బాబు, క్రికెట్ ఆంపియర్ అన్సర్బన్, ఆర్డిటీ క్రికెట్ ప్లేయర్ శ్రీకాంత్లు వారి వెంట ఉన్నారు.

సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష

విశాలాంధ్ర - అగళి : ఈనెల 24న రాష్ట్ర ప్రభుత్వం ప్రతష్టాత్మకంగా ప్రారంభిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ నరేంద్ర కుమార్, తహసీల్దార్ సుబ్బారావు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయం లో జగనన్న సురక్ష కార్యక్రమ నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు, గ్రామరెవెన్యూ అధికారులు, సచివాలయాల వెల్ఫేర్, డిజిటల్ సహాయకులకు శిక్షాణాకార్యక్రమంను నిర్వహించారు. జిల్లాలో 24నుండి నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు వీలైనంత ఎక్కువ సర్వీసులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లు ఫణి రాజు, రంగనాథ్, అశోక్, వేణు గోపాల్, పద్మావతి, రమ్య, విఆర్వో లు దొడ్డి గౌడ, లావణ్య, మంజమ్మ, కుమారి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సోమందేపల్లి: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎల్‌పిఓ శివారెడ్డి ,తాహసిల్దార్ సురేష్ కుమార్ ,ఎంపీడీవో నాగరాజు, రావు ఎంఈఓ ఆంజనేయ నాయక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విఆర్వోలు సచివాలయ సిబ్బంది, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులను గుర్తించేం దుకు ఇంటింటి సర్వే చేయాలని ఎంపీడీవో ఆదినారాయణ, తహసిల్దార్ రవి నాయక్ లు పేర్కొన్నారు. శనివారం మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన వాలంటీర్లతో జగనన్న సురక్ష పథకం సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయ పరిధిలో గల పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ,వాలంటీర్లందరికీ ప్రభుత్వం ప్రారంభించిన జగనన్న సురక్ష పథకం పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ఆదినారాయణ, తహసిల్దార్ రవి నాయక్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.